REGD : NO. H 18 విడిప్రతి 0-20పై. 13-8-65 శుక్రవారం

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 32

జమీన్‌రైతు విద్యా సంచిక

27-8-65 తేది మామూలుసంచికతోబాటు వెలువడుతుంది

ప్రత్యేక వ్యాసాలు — చిత్రాలతో సంచిక విషయపూర్ణంగా ఆకర్షణీయంగా వుంటుంది.



సినితార శ్రీమతి నిప్పాణి జమున–శ్రీ జూలూరి వెంకటరమణరావు

(జమున పెళ్లిముచ్చట్లు 9 వ పేజీలో చదవండి)

## హైదరాబాదు లేఖ

- ★ సంవత్సరంలో తొలిసారిగా జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశం
- ★ సంజీవరెడ్డి హాజరు–ఏ.సి.గైర్‌హాజరు
- ★ నాల్గవప్రణాళిక మొత్తంతో ముడిబడి వున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ
- ★ శాస్త్రిప్రభుత్వాన్ని బలపరచడం సంజీవరెడ్డి భవిష్యత్తును భద్రపరచుకోవడమే
- ★ పన్నులభారాన్ని గూర్చి చెంగల్రాయ నాయుడుగారి విమర్శలు
- ★ మంత్రివర్గ విస్తరణ వూహాగానాలు

10 తేది యిచ్చట జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం అనేక విధాల ప్రాముఖ్యమైనది. కాంగ్రెస్ సంస్థను చైతన్యవంతం చేయగలరనుకున్న శ్రీ తిమ్మారెడ్డిగారు అధ్యక్షులైన సంవత్సరానికి (వారు అధ్యక్షులైంది 1964 ఆగస్టు 10 తేది) జరుగుతున్న మొదటి సర్వసభ్య సమావేశం యిది! ఉక్కుమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు పాల్గొని, తీర్మానాలు ముఖ్యమైన విషయాల్లో స్వయంగా చొరవ తీసుకున్న సమావేశం యిది! ఇరిగేషన్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గైర్‌హాజరైన సమావేశమిది! ఈవిధంగా సరిగా ఒక్క సంవత్సరానికి జరిగిన ఈ పిసిసి సమావేశం ప్రాధాన్యం వహించింది.

సంజీవరెడ్డిగారు హాజరై, చొరవతీసుకొనుటకు కారణం కనపడుతుందికాని, ఏ. సి. సుబ్బారెడ్డిగారు యెందుకు గైర్‌హాజరు కావలసివచ్చిందో తెలిసికొనుటకు అవకాశం దొరకలేదు. ఒక్క పి. సి. సి. సమావేశానికేకాదు, శ్రీ సంజీవరెడ్డిగారు వుండిన ఎచ్చటకూడా సుబ్బారెడ్డిగారు కనుపించలేదు. 'లేక్‌వ్యూ'లో బసచేసిన సంజీవరెడ్డిగారిని ఏ రెండు మూడు వందల మందో ముట్టడించి వుండినారు. పూలమాలలవర్షం కురిపిస్తుండినారు. వీరిలో కనీసం రెండు వందలమందైనా ఎం. ఎల్. ఏ. లుంటారనిపించింది. ఏ. సి. సుబ్బారెడ్డిగారుమాత్రం కనుపించలేదు. అట్లనే యింకోచోటకూడా ఏ. సి. లేరు. అలా ఎందుకు జరిగిందో తెలియలేదు. ఆశ్చర్యంమాత్రం తప్పలేదు.

సమావేశంలో చాలమంది మాట్లాడారు; పెక్కుతీర్మానాలు గావించబడినవి. ఉపన్యాసాల్లో ప్రభుత్వం పట్ల విమర్శనా దృష్టితో, వ్యంగ్యాత్మకంగా జరిగిన శ్రీ ఎన్. పి. చెంగల్రాయనాయుడుగారి వుపన్యాసమే చెప్పుకోదగి వుండినది. రైతుల మీద యిప్పటికే పన్నులభారం పెరిగిపోయింది. ఇంకా వేయాలంటున్నారు. వారు వీమాత్రం భరించలేరు. ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి తాము రైతులమే నంటారుకాని, రైతుల విషయం ఆలోచించడమేలేదు. మనం ఎన్నికలకు ముందున్నామనే విషయమైనా గమనించండి– అన్నారు చెంగల్రాయనాయుడుగారు. వారి వుపన్యాసం ఘాటుగావుండినది. అయితే



రాష్ట్రకాంగ్రెస్ రాజకీయాలలో కీలకస్థానాన్ని కోల్పోయిని శ్రీ సంజీవరెడ్డి

ముఖ్యమంత్రి వెంటనే చెంగల్రాయనాయుడికి జవాబుచెప్పారు. పన్నులు వేయకుండా తప్పదు; 45 కోట్ల రూపాయల మేరకు పన్నులు విధించబోతున్నామని గట్టిగా చెప్పివేశారు.

పిసిసి చేసిన తీర్మానాల్లో ముఖ్యమైనవి రెండున్నాయి. నాల్గవప్రణాళిక మొత్తం తగ్గకూడదనేది ఒకటి. స్వార్థంతో ఆలోచిస్తే ఆంధ్రప్రదేశ్‌కు యిది చాలాముఖ్యం. ప్రణాళిక మొత్తంతగ్గితే, ముందు మన విశాఖపట్నం ఉక్కుకర్మాగారానికి ముప్పు వస్తుంది. మన నాయకులు అది గ్రహించి నట్లున్నారు; అందుకే నాల్గవ ప్రణాళిక మొత్తం ఏ పరిస్థితుల్లోను తగ్గకూడదంటున్నారు; అది తగ్గినప్పుడు రాష్ట్రప్రణాళిక మొత్తంకూడా తగ్గకతప్పదుగదా! సంజీవరెడ్డిగారి వుపన్యాసాన్నిబట్టి ఐదవ వుక్కుకర్మాగారం విశాఖకు రాకుండా పోతుందని అభిప్రాయపడవలసిన అవసరం కనుపించలేదు.

రెండోతీర్మానం–లాల్‌బహదూరుశాస్త్రి నాయకత్వాన్ని, ప్రభుత్వాన్ని, దాని విధానాలను బలపరుస్తూ; వారి విదేశాంగ విధానాన్నికూడా సమర్థిస్తూ చేసిన తీర్మానమొకటి ముఖ్యమైనది. ఇది సంజీవరెడ్డిగారు చేయించిన తీర్మానం. శాస్త్రి ప్రభుత్వానికి ప్రజాభిమానాన్ని చేకూర్చడమంటే, సంజీవరెడ్డిగారు తన భవిష్యత్తును భద్రపరచుకోవడమని వేరేచెప్పలనిలేదు. కాని, ప్రస్తుత పరిస్థితిలో శాస్త్రి ప్రభుత్వాన్ని, వారి నాయకత్వాన్ని ఎవరైనా బలపరచడం అవసరమే.

ఇవి 10 తేదీ జరిగిన పి సి సి విశేషాలు.

' ' '

మంత్రివర్గ విస్తరణకు సంబంధించి, అదే పనిగా జరిగిన వూహాగానాలు, ఒక్కసారి నష్టమైగినాయి. పత్రికలలోకూడా ఈ వార్తలు కనుపించడంలేదు. బహిరంగంగా ఏమిలేనట్లే కనుపించవచ్చు

—కొరవ 7 వ పేజీలో

రోజంతా వుత్సాహముగా వుండుటకు

**ఆరోగ్యలేహ్యము**

(Registered)

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము'ను సేవించిన ప్రొద్దుననే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము, పాలుమాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి - రక్తవృద్ధిపరచుచు, మెదడును, దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. అజీర్ణము, కాలకడుపునొప్పి, కీళ్లనొప్పులను నివారించును. రుచి, సువాసన కలిగియుండును.

ప్రతి యింట నుండదగిన దివ్యౌషధము.

పెద్దడబ్బి రూ. 2-00. శ్యాంపిల్ డబ్బి 0-40 పైసలు

అన్ని మందులషాపులలో దొరకును.

బాబిలాల్ ఫార్మశి, సుబేదారుపేట–నెల్లూరు

వచ్చింది శ్రావణమాసం

పెట్టండి పెండ్లిలగ్నం

* * * * * *

కట్టండి - శిల్కు – పట్టు – నేతచీరలు

మీ ఫ్యాషనుకు తగినవి – మీకు నచ్చినవి,

మీరు కోరినవి – రండి - చూడండి - కొనండి

ఆనందించండి – అనుభవించండి,

ఆదరించండి – ధరలు సరసం

మీ అభిమాన

**ఫ్యాన్సీ సిల్కుహౌస్**

ట్రంకురోడ్డు—నెల్లూరు.

## జనవాణి

### "కోవూరు సమితిలో మేమంతా హాయిగావున్నాం"!

గత 30 తేది 'ఆమీా రైతు' లో "కోవూరు సమితిలో ఉపాధ్యాయులు" అనే శీర్షిక క్రింద మా సోదర ఉపాధ్యాయుడు ప్రకటించిన విషయం తెలసినదే.

కోవూరుసమితి పాలన ప్రారంభమైన లగాయతు యిప్పటివరకు ఉపాధ్యాయుల జీతముల చెక్కులు ప్రతినెల 3,4 తేదుల్లో అందుచున్నవి. జీతముల చెక్కులను రిజిష్టరు పోస్టుద్వారా పంపిన మాకు అనేక విధాలైన యిబ్బందులు కలుగును. ఉత్తరవులు మొదలైనవి మేము నేరుగా 3, 4 తేదుల్లో బ్యాంకుఆఫీసునకువచ్చిన తీసుకొన గలవారం. ఇప్పటివరకు యీ సమితిలో యింక్రిమెంట్లుగాని, లీవుల మంజూరుగాని, అరియర్స్ జీతములు వగైరాలు మాకు సకాలములోనే అందుచున్నవి.

మా సోదర ఉపాధ్యాయుడు ప్రకటించిన విధముగా స్టేడియం టిక్కెట్లకు రసీదులు యివ్వబడలేదు అనుమాట కేవలము అసత్యం. రసీదులు యిచ్చియున్నారు. మా ఉద్యోగాలకు సంబంధించి లోటుపాట్లు యేమీ మాకు జరగిడంలేదు.

కాన యికమీద అలాంటి ఉపాధ్యాయులు తమ అసత్య ప్రచారాలను ఉపసంహరించుకోవల్సిందిగా కోరుతున్నాము.

కోవూరుసమితి ఉపాధ్యాయులు—
(1) టి. వి. కృష్ణమూర్తి (కోవూరు)

—8-వ పేజీలో

# అమ్మోనియం సల్ఫేటే మన భూములకు అనువైనది!

మన ఆంధ్ర ప్రదేశ్ లో ముఖ్యంగా మారుటేరు- సామర్లకోట, మారుటేరు, బోధన్ ప్రాంతాలలో ఎరువులను గురించిన ప్రయోగాలు చేయబడ్డాయి. వాటి వివరాలు తెలుసుకుందాం.

సామర్లకోట: ఇచట వరిపండించే నేలలు తెల్లామండలి నేలలకు చెందినవి. ఇవి బరువగు నేలలు. ఏ యెరువు వేయకుండా ఉత్తపొలంలోనే వరి పండించినపుడెకరాకు 31-3 మణుగుల (రెండుమణుగులు--ఒక బస్తా) ధాన్యం దిగుబడిరాగా, ఎకరాకు 20 పౌనుల నత్రజని (100 పౌనుల అమ్మోనియంసల్ఫేటు) అందించినపుడెకరాకు మూడు మణుగుల (1½బస్తా) అధిక దిగుబడి వచ్చింది. కాగా 40 పౌనుల నత్రజనిని (200 పౌనుల అమ్మోనియం సల్ఫేటు) అందించినపుడు ఎకరాకు 6.2 మణుగులు అధికంగా దిగుబడి లభించింది.

డాక్టరు గూడూరి వెంకటచలం
ఎం. ఎస్‌సి., పిహెచ్.డి.

ఇక బోధన్‌లో మధ్యరకపు నల్లభూములందు ఎట్టియెరువు వేయకుండా యెకరాకు సరాసరిని 25 మణుగుల ధాన్యం పండించగా, 20 పౌనుల నత్రజని నిచ్చే యెరువులను వేసినపుడెకరాకు 1.9 మణుగుల ధాన్యం అదనంగా పండింది. కాగా, 40 పౌనుల నత్రజనినిచ్చే యెరువులను వేసినపుడు 3.9 మణుగుల అదనపు ధాన్యం పండింది. ఈ ప్రయోగాలు తేలిక భూములలోను, యెర్రనేలలలోకూడా చేశారు. అలాంటి భూములలో అసలు నత్రజని యెరువులు వేయకుండా వున్నప్పుడు వరి దిగుబడి 18 నుంచి 23 మణుగుల వరకూ వున్నది. 20 పౌనుల నత్రజని నివ్వగల యెరువులను వేసినపుడెకరాకు 3.5 మణుగులు, 40 పౌనుల నత్రజనినిచ్చే యెరువులను వేసినపుడెకరాకు ఆరు మణుగుల అధికదిగుబడి లభించింది.

మారుటేరు ప్రాంతంలోని నేలలు చాల బరువైననేలలు. ఇవి చాల సారవంతమైన నేలలు. యెక్కువ దిగుబడినిచ్చే నేలలు. ఈ ప్రాంతంలో జరిపిన ప్రయోగాలను బట్టి అసలు యెరువువేయకుండా వున్నపుడెకరాకు 39.2 మణుగుల ధాన్యం పండింది. 20 పౌనుల నత్రజని అందజేసినపు డెకరాకు 5.1 మణుగులు, 40 పౌనుల నత్రజని అందజేసినపుడెకరాకు 6.8 మణుగుల అధికదిగుబడి లభించింది.

పై ఫలితాలనుబట్టి ఒక నిర్ధారణకు తేలికగా రావచ్చును. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రాంతంలోనైనా నత్రజనినిచ్చే యెరువులను వేసినపుడు 20 పౌనుల నత్రజనికి మూడు మణుగులు, 40 పౌనుల నత్రజనికి ఆరు మణుగుల అధిక దిగుబడి యెకరా వరిపైరునుంచి లభిస్తున్నది. ఇది సత్యదూరమైన విషయంకాదు. అయితే,

## రైతులోకం

నత్రజనిని ఏ రూపంలో అందిస్తే యెక్కువ లాభదాయకంగా వుంటుందో మనం యిపుడు ఆరా తీయాలి.

### నత్రజనినిచ్చే ఎరువులు

ఈ ప్రయోగాలలో అమ్మోనియం సల్ఫేటు, యూరియా, కాల్షియం అమ్మోనియం నైట్రేటు మొదలగు నత్రజనినిచ్చే రసాయనికపు యెరువులను విడివిడిగా వాడి వాటి ఫలితాలు కనుగొన్నారు.

సామర్లకోటలో- అమ్మోనియంసల్ఫేటు రూపేణా 20 పౌన్ల నత్రజనిని అందించినపుడెకరాకు మూడు మణుగులు, 40 పౌన్ల నత్రజనికి ఆరుమణుగుల అధిక దిగుబడి లభించింది. ఇక "యూరియా" రూపాన ఎకరాకు 20 పౌన్ల నత్రజనికి 3.7 మణుగులు, 40 పౌన్ల నత్రజనికి అయిదు మణుగులూ అధిక దిగుబడి లభించింది. ఇక బోధన్‌లో చేసిన పరిశోధనలనుబట్టి అమ్మోనియం సల్ఫేటుకంటే, యూరియా చాలతక్కువవని తేలింది. ఎందుకంటే యూరియారూపాన 20 పౌన్ల మూడు మణుగులు, 40 పౌన్ల నత్రజనికి నత్రజనికి 3.9 మణుగులుమాత్రమే అధిక దిగుబడి లభించింది.

మారుటేరు ప్రాంతంలో 20 పౌన్ల నత్రజనిని, అమ్మోనియం సల్ఫేటు రూపేణా అందించినపుడెకరాకు 8.3 మణుగులు, 40 పౌన్ల నత్రజనికి 13.8 మణుగుల అధికదిగుబడి వచ్చింది. కాగా యూరియా రూపేణా 40 పౌన్ల నత్రజనిని అందించినపుడెకరాకు 10.8 మణుగులు మాత్రమే అధికదిగుబడి లభించింది.

అమ్మోనియం నైట్రేటునువేసినకూడా ఫలితాలు మారాయి. కాని అమ్మోనియం

—11-వ పేజీలో

మీ ప్రత్తి పంట లాభాలను
CYANAMID
మెలాథియోన్ తో
అధికం చేయండి!
కీటకాల బెడద నుంచి ప్రత్తి తోటను కాపాడే క్షేమకరమైన క్రిమినాశని

సయానమిడ్ మెలాథియోన్ శక్తివంతమైన సర్వవిధ క్రిమిసంహారిణి
సయానమిడ్ మెలాథియోన్ బజారులో దొరికే ఏ ఇతర క్రిమినాశని కన్నా ఎక్కువ రకాల కీటకాలనూ, పీడలనూ అద్భుతంగా నిర్మూలిస్తుంది. 90 రకాల పంటలను నాశనం చేసే నూరు రకాల చీడ పురుగులనూ, పశువులకూ, కోళ్లకూ, జంతువులకూ, మనుషులకూ హాని కలిగించే కీటకాలనూ సంహరిస్తుంది. ప్రత్తి పంటకి పరమ శత్రువులైన ఎఫిడ్స్, కాటన్ బగ్స్, కాటన్ జసిడ్స్, కాటన్ లీఫ్-రోలర్స్, కాటన్ ప్లాంట్ లైస్, కాటన్ మైట్ లైస్, త్రిప్స్ వంటి అనేక పీడలను క్షణంలో నాశనం చేస్తుంది. సయానమిడ్ మెలాథియోన్ ఒక్క చుక్క వేస్తే చాలు, వేలకొద్దీ కీటకాలు వెంటనే చస్తాయి! పైగా ఇతర క్రిమినాశక ద్రవ్యాలకు లొత్తిగా మొండికెత్తిన కీటకాలను కూడా ఇది తుదముట్టిస్తుంది.

అయినా సయానమిడ్ మెలాథియోన్ క్షేమకరమైనది
సయానమిడ్ మెలాథియోన్ క్షేమకరమైనది కనకనే చెరకు తోటకి ఏ హానీ కలగదు: పశువులకూ, కోళ్లకూ, పొలంలో పనిపాటలు చేసే వారికీ ఏ ప్రమాదమూ జరగదు; తోటలో చల్లేటప్పుడు ముసుగు వేసుకోనక్కరలేనంత క్షేమకరమైనది.


సయానమిడ్ మెలాథియోన్ చల్లండి...ఏ ఏటికా యేడు ఏ పంటకా పంట పుష్కలంగా పండించండి

CYANAMID
మెలాథియోన్



పంట చీడలకు క్షయకరం
పల్లె రైతులకు క్షేమకరం






HCI 4 TL
సయానమిడ్ ఇండియా లిమిటెడ్, పోస్ట్ బాక్సు 1894, బొంబాయి 1.

